



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 242 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 12-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-




వన్ నేషన్ దినపత్రికను ఆదరిస్తున్న పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు మా హార్థిక శుభాకాంక్షలు


## హైదరాబాద్, సికింద్రాబాద్ 3 ముక్కలు!




**న్యూఢిల్లీ, జూన్ 11 (వన్‌నేషన్):** నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మహిళా బిల్లుతో ముడిపెట్టి గతంలో దెబ్బతిన్న కేంద్ర ప్రభుత్వం.. మళ్లీ ఆ దిశగా వేగంగాఅడుగులు వేస్తోంది. అందుకు కార్యరంగాన్ని సిద్ధం చేసే క్రమంలో భాగంగా డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రధాని ఆర్థిక సలహా మండలి (ఈఏసీ–పీఎం) కీలక ప్రతిపాదనలతో వర్కింగ్ పేపర్‌ను సమర్పించింది. దేశంలో లోక్‌సభ నియోజకవర్గాలను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 824కు పెంచాలని సూచిస్తూనే.. ఎన్ని నియోజకవర్గాలను విభజించాలి? ఎన్ని భాగాలుగా విభజించాలి? అందుకు కేవలం జనాభాను మాత్రమే కాకుండా ఏయే అంశాలను ప్రాతిపదికగా తీసుకోవాలనే వివరాలను 'డీలిమిటేషన్ వర్కింగ్ పేపర్ 2026' పేరిట రూపొందించిన 78 పేజీల నివేదికలో పొందుపరచింది. పునర్విభజనకు దేశవ్యాప్తంగా ఒకే విధానాన్ని పాటించాల్సిన పని లేదని.. అన్ని నియోజకవర్గాలనూ విభజించక్కర్లేదని, మొత్తం 170 నియోజకవర్గాలను విభజిస్తే సరిపోతుందని అందులో సూచించింది. ఆ 170 స్థానాల్లోనూ.. 59 నియోజకవర్గాలను రెండు ముక్కలుగా, 111 నియోజకవర్గాలను 3 ముక్కలుగా చేయాలని అభిప్రాయపడింది. 2009 నుంచి 2024 వరకు జరిగిన లోక్ సభ ఎన్నికల డాటా బేస్ ఆధారంగా.. నియోజకవర్గాల పునర్విభజనకు జనాభాతో పాటుగా అధిక పట్టణీకరణ, ఎస్సీ జనాభా, ఎస్టీ జనాభా, భాషాపరమైన పోలరైజేషన్ (అంటే ఒకే భాష మాట్లాడేవారి సమూహం ఒకేచోట ఎక్కువగా ఉండడం), భాషాపరమైన వైవిధ్యం (ఒకే చోట వివిధ భాషలకు చెందిన సమూహాలు ఉండడం).. అనే మరో ఐదు అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సలహామండలి సూచించింది. ఈ ప్రాతిపదికలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మూడు భాగాలుగా చేయాలని ఈఏసీ–పీఎం సూచించిన నియో.జకవర్గాల్లో.. తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు.. ఏపీలోని విశాఖ, కడప, రాజంపేట, నంద్యాల ఉండడం గమనార్హం. ఉదాహరణకు.. హైదరాబాద్‌లో తెలుగు, ఉర్దూ భాషలు మాట్లాడేవారి సంఖ్య

4లో



## ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీతో విద్యార్థులకు భవిష్యత్తు నైపుణ్యాలు

### సీఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ, జూన్ 11 (వన్‌నేషన్):** ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో ఈరోజు (గురువారం) జరుగుతున్ననీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూలన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు.ఆర్టీజీఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని

6లో

## ఏఐతో జోరు.. ఎల్‌నినోపై పోరు

### హాజరైన 28 రాష్ట్రాల ముఖ్యమంత్రులు



**న్యూఢిల్లీ, జూన్ 11 (వన్‌నేషన్):** పాలనలో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను విరివిగా వినియోగించుకోవాలని.. సైబర్ మోసాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వంటి కొత్తగా తలెత్తుతున్న సామాజిక సమస్యలను అధిగమించేందుకు రక్షణ చర్యలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. అలాగే ఎల్‌నినో పరిస్థితులవల్ల కలిగే ప్రమాదాలను హెచ్చరిస్తూ.. మరింత పటిష్ఠమైన నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని సూచించారు. అనేక ప్రధాన ఆర్థిక వ్యవస్థలు అస్థిరత, అనిశ్చితి పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ భారత్ వృద్ధి గాథ ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉందని పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో ప్రధాని మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 11వ పాలకమండలి సమావేశం జరిగింది. దీనికి 28 రాష్ట్రాల సీఎంలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్ర మంత్రులు, నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందని.. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచ ఉత్తమ విధానాలను అమలు చేయాలని రాష్ట్రాలకు సూచించారు. కాగా, నీతి ఆయోగ్ సమావేశానికి 28 రాష్ట్రాల సీఎంలు హాజరుకావడం ఇదే తొలిసారని అధికారులు వెల్లడించారు. దేశ ఆహార భద్రత, పోషణ, సంపదకు రైతులే మూలస్తంభాలని, వారి జీవితాలను సులభతరం చేయడానికి కేంద్రం అన్ని విధాలా కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా '12 ఏళ్ల కిసాన్ సమృద్ధి' పేరుతో ఎక్స్‌లో ఆయన పోస్టులు చేశారు.

## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతిని సాధిస్తాం

**- భూసేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యండి.. అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం - కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : భట్టి - ప్రతీ ఎకరాకు నీరు అందించడమే లక్ష్యం : పొంగులేటి**



**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టులోని సీతమ్మసాగర్ బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన పర్యావరణ అనుమతులను సాధిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. భూసేకరణ, పునరావాసం, పునర్నిర్మాణం, అటవీ సంబంధిత అంశాలకు రూ.200 కోట్లు కావాలని అడిగారని, వాటిని ప్రాధాన్య అంశంగా తీసుకుంటామన్నారు. అలాగే, 15 రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తామని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ హైదరాబాద్‌లోని జలసౌధలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రాజెక్టుకు అవసర మైన అటవీ, పర్యావరణ అనుమతులు సాధించాలని, అంతకంటే ముందు కోర్టు కేసులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల్లో బలమైన వాదనలు


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?



బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**బడంగ్ పేట, జూన్10 (వన్ నేషన్) :** బడంగ్ పేట నగర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్లోబల్ బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరి ప్రసాద్ శర్మ గారి సహకారంతో వారి నేతృత్వంలో ఆలయ ధర్మకర్తలు చక్రవర్తుల జగన్మోహన్ ఆచార్యులు సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు ప్రధాన కార్యదర్శి నందూరి ప్రకాష్ కోశాధికారి రాంబాబు ఉపాధ్యక్షులు మంత్రాల శ్రీరామ్ మూర్తి నవీన్ కుమార్ వేముల కవిత సంయుక్త కార్యదర్శి మధుసూదన్ రావు ప్రచార కార్యదర్శి వేముల రవీందర్ రావు గోగులపాటి శ్రీనివాసరావు సిరిపురం నరేందర్ జనగామ ఉమా శంకర్ రావు శ్రీమతి మాధురి శ్రీమతి







పావని శ్రీమతి ఉపాధ్యాయుల శారద రాయప్రోలు వెంకట సుబ్రహ్మణ్యం గారు తనకంటి రాజేష్ గార్ల చేతుల మీదుగా దాదాపు 200 మంది విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు మరియు పెన్నులు విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరిగింది.

గిరి ప్రసాద్ శర్మ ఈ ఉచిత పుస్తకాలను అందజేసి వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా వారికి బ్రాహ్మణ సేవా సంఘం తరపున అధ్యక్షులు మంగు రాఘవరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో అత్యున్నత ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ మార్కులతో వారి తల్లిదండ్రులకు బ్రాహ్మణ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరడం జరిగినది. ఆలయ ధర్మకర్తలు చక్రవర్తుల జగన్మోహనాచార్యులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# జగిత్యాలలో టీపీసీసీ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ శిక్షణ శిబిరం

### ప్రతి నిజమైన ఓటును కాపాడాలని కాంగ్రెస్ నేతల పిలుపు

**జగిత్యాల, జూన్ 10 (వన్ నేషన్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ – Special Intensive Revision)పై బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) భారీ స్థాయిలో అవగాహన మరియు శిక్షణ శిబిరం నిర్వహించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, ఓటర్ల జాబితా ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండడం మరియు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఉండేలా పార్టీ కార్యకర్తలకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలను అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, టీపీసీసీ పరిశీలకుడు మరియు మాస్టర్ ట్రైనర్ డి. వినోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గడంగి నందయ్య హాజరై, ఓటర్ల ధృవీకరణ మరియు ఎన్నికల పారదర్శకత ప్రాముఖ్యతపై పాల్గొన్న వారికి మార్గనిర్దేశం చేశారు. సభను ఉద్దేశించి మాట్లాడిన టీపీసీసీ మాస్టర్ ట్రైనర్ డి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి నిజమైన పౌరుడి ఓటు హక్కును కాపాడడం కాంగ్రెస్ కార్యకర్తల అత్యంత ముఖ్యమైన బాధ్యతలలో ఒకటని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలను వివరించి, ఓటర్ల జాబితాలను పరిశీలించడం, లోపాలను గుర్తించ డం మరియు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధానంలో సవరణల కోసం దరఖాస్తు చేయడం వంటి అంశాలపై బీఎల్ఏలకు శిక్షణ ఇచ్చారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికలను నిర్ధారించడం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అజెండాలలో ఒకటని వినోద్ కుమార్ తెలిపారు. ప్రజాస్వామ్య సంస్థలను పరిరక్షించడం, పౌరుల ఓటు హక్కులను కాపాడడం వంటి అంశాలపై రాహుల్ గాంధీ నిరంతరం తన గళాన్ని వినిపిస్తున్నారని పేర్కొన్నారు. శాశ్వతంగా విదేశాల్లో స్థిరపడిన వారు లేదా ఇతర కారణాల వల్ల అనర్హులైన వారి వివరాలను కూడా సమగ్రంగా పరిశీలించి, ఓటర్ల జాబితా ఖచ్చితత్వం మరియు విశ్వసనీయతను కాపాడాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఓట్ల అక్రమాలు లేదా జాబితాల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఉండేందుకు ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడిందని తెలిపారు. ప్రతి చట్టబద్ధమైన ఓటు రక్షించబడేలా బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, ధృవీకరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని



పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఎన్ఆర్ఐ టీపీసీసీ కన్వీనర్ చాంద్ పాషా, ప్రముఖ రచన "గల్ఫ్ గాయం" పుస్తకంతో పాటు ఒక జీవిత చరిత్ర గ్రంథాన్ని టీపీసీసీ కోఆర్డినేటర్ మరియు మాస్టర్ ట్రైనర్ డి. వినోద్ కుమార్‌కు గౌరవ సూచకంగా అందజేశారు. ఈ సందర్భంగా చాంద్ పాషా, వినోద్ కుమార్‌కు ఘన స్వాగతం పలికి, అసెంబ్లీ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు ఓటరు అవగాహన మరియు ఓటర్ల జాబితా ధృవీకరణపై శిక్షణ అందిస్తున్నందుకు ఆయనను అభినందించారు.

చాంద్ పాషా మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ ఖన్నా, ఎన్ఆర్ఐ టీపీసీసీ కన్వీనర్ చాంద్ పాషా, సీనియర్ నాయకులు కొత్త మోహన్, గట్టు సతీష్, అనుమల్ల కృష్ణహరి, రవీందర్ రావు తదితరులతో పాటు జగిత్యాల నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ఓటరు అవగాహన, ఎన్నికల పారదర్శకత కోసం నిరంతరం కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు సామూహికంగా ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్ర˘మం ముగిసింది. ఈ శిక్షణ ద్వారా ఓటర్ల ధృవీకరణ ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి నిజమైన ఓటు రక్షించబడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది భారతదేశంలో మరింత బలమైన, పారదర్శక ప్రజాస్వామ్య నిర్మాణానికి రాహుల్ గాంధీ కలలుగన్న దిశలో ఒక ముఖ్యమైన అడుగుగా వారు అభివర్ణించారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### - ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ములుగు, జూన్10(వన్ నేషన్) :** ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా డీఈవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక




ఫీజులు వసూలు చేయడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి దోపిడీ చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ విద్యా సదుపాయాలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు,రాజకుమార్,నారా దిలీప్, కుమార్, ప్రవీణ్, నవీన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికిన మేడి నరేష్

**చిట్యాల, జూన్ 10 (వన్ నేషన్) :** రైతుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం కార్యక్రమం సందర్భంగా హైదరాబాద్ నుండి నల్గొండ వెళ్తూ చిట్యాల మండల కేంద్రం కనకదుర్గ సెంటర్ లో తెలంగాణ రక్షణ సేన పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి నరేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అభిమానులతో, కార్యకర్తలతో మాట్లాడుతూ వచ్చేది మన ప్రభుత్వమే అని దీమా వ్యక్తం చేశారు, తన



యొక్క కాన్వాయ్ ని నిలిపివేసి మేడి నరేష్ ను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మేడి నరేష్ మాట్లాడుతూ ప్రతిసమస్యపై కోట్లాడే దమ్మున్న నాయకురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ తెలంగాణ మాధవక్క, నార్కెట్పల్లి మండల నాయకులు చిరుమర్తి ఉపేందర్, చిరుమర్తి ప్రవీణ్ , మండల కేంద్రం నుంచి దాదాపు 100 మంది మహిళలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యమకారుల డిమాండ్లతో కూడిన మెమోరాండం

**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** తెలంగాణ ఉద్యమకారుల కేకే కమిటీ సభ్యులు రాములునాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరడం జరిగింది ప్రతి ఉద్యమకారుడుకి 250 గజాల భూమి 25 వేల పెన్షన్ గుర్తింపు కార్డు ఇచ్చి ఉద్యమకారులను వెంటనే ఆదుకోవాలని వారిని కోరడం జరిగింది ఉద్యమకారుల




డిమాండ్లతో కూడిన మెమరండం వారికి అందజేయడం జరిగింది. రాములు నాయక్ స్పందిస్తూ త్వరలో ఉద్యమకారులు దగ్గర నుండి అప్లికేషన్స్ తీసుకుంటున్నామని వెంటనే వెరిఫికేషన్ చేసి నిజమైన ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేస్తామని వారు చెప్పడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే పద్మ, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ సామ అంజిరెడ్డి భో గేరాజేశ్వరి రాజేష్ మహేందర్ తదితర ఉద్యమకారులు కలవడం జరిగింది.

# కాచిగూడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత

**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ గురువారం ప్రకటించిన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో కాచిగూడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం కలిపి 78% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. MPC ప్రథమ సంవత్సరంలో టి. కావ్యాంజలీ 470 మార్కులకు గాను 464 మరియు K. హంసిని 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను పెంపొందించి న సందర్భంగా వారిని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చిరంజీవి మరియు అధ్యాపకులు అభినందించారు.



కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులు గాను 466 మార్కులు సాధించిన విద్యార్థిని టి. కావ్యాంజలి రెడ్డికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చిరంజీవి, లెక్చరర్ రజిని పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## రోడ్లపై వర్షపు నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలి : మాధరి రమేష్



**బాలాపూర్, జూన్ 11 (వన్‌నేషన్):** వర్షాకాలం నేపథ్యంలో వర్షం సమయంలో ఎక్కడెక్కడ రోడ్లపై నీరు నిల్వ ఉంటుందో ఆ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, మరియు హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ధర్మకర్త మాదరి రమేష్, విజయకుమార్. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం జిహెచ్ఎంసి 58,60వ డివిజన్లో పరిధిలోని బాలాపూర్ చౌరస్తా, విశాల్ మార్ట్, చందనం చెరువు, ఎస్వైఆర్ కన్వెన్షన్ పరిసర ప్రాంతాలలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందని, వర్షాల నేపథ్యంలో రోడ్లపై నీరు నిలువతో వానదారులకు మరియు పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పర్యటించడం జరిగిందని, రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు మాధరి రమేష్ తెలిపారు.

## ఖత్నా చౌ కార్యక్రమం



**తాడపత్రి, జూన్ 11 (వన్‌నేషన్):** అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గ తీర్నపల్లి గ్రామం మిడుతూరు దస్తగిరి అమ్మ మిడుతూరు నసరుద్దీన్ (నరసింహులు) గారి మనవడు. మిడుతూరు జిలేఖ మిడుతూరు నజీర్ గారి కుమారుడు మహమ్మద్ రియాజ్. ఖత్న చౌ ఉదయం 11 గంటలకు మిడుతూరు మహమ్మద్ రియాజ్ బాబు పూలమాలతో రసం చేయించి బ్యాండ్ మేళాలతో మేరవని నిర్వహించారు మాబు సుబహాని జండా కట్ట వద్ద పాతీయ చేయించి ఇంటి వద్ద భోజనం కార్యక్రమం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఆర్ టి ఐ పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు కొదేగంటి నబి రసూల్. దూదేకుల ప్రెసిడెంట్ కొడెగంటి హుస్సేన్ పీరా, ట్రెజరర్ గూడూరు మహబూబ్ సాబ్ ,కొడగంటి కుళ్లాయప్ప, మహబూబ్ బాషా, హుస్సేన్ పీరా, హాజీ వలీ ,రెహాన్ ,వ, మస్తాన్, దస్తగిరి, రియాజ్ ,కమల్ భాష, బంధుమిత్రులు పాల్గొన్నారు.


## అన్నపూర్ణ స్కీమ్‌కు 10 సంవత్సరాలు పూర్తి

### దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 11 (వన్‌నేషన్):** తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ఆధ్వర్యంలో అన్నపూర్ణ స్కీమ్ ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి MLA మాధవరం కృష్ణారావు , మల్కాజ్గిరి పార్లమెంట BRS అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దివ్యాంగుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రామచంద్రయ్య తో కలిసి త్వరలో మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మహిళా అధ్యక్షురాలు కవిత, సుజాత గౌడ్, పారిజాత, స్వాతి ముదిరాజ్, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్త,స్థానిక నాయకులు మహంకాళి సూర్యనారాయణ, జేరుపోతుల రవీందర్ రావు , ఎడ్ల ప్రభాకర్,దారం సతీష్ గుప్తా,దండు కుమార్,ముత్యాల మురళీధర్, మల్లారెడ్డి,నర్ర దేవేందర్ రెడ్డి, మొగుడంపల్లి కిరణ్ గుప్తా, కందుల రమేష్,సోషల్ మీడియా అధ్యక్షులు మొహమ్మద్ బాబా బాలానగర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సూర్య ప్రకాష్ కోరపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ప్రాంతానికి చెందిన దివ్యాంగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## బీజేపీ గలీజ్ రాజకీయాలు చేస్తోంది: జగ్గారెడ్డి



**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** ప్రధానమంత్రి గా 12 ఏండ్లుగా ప్రభుత్వం లో ఉంటూ గలీజ్ రాజకీయాలు చేస్తోంది. మీనాక్షి నటరాజన్ ను ఉద్దేశపూర్వకంగా బీజేపీ అట్టుకుంది. మధ్యప్రదేశ్ లో మూడో రాజ్యసభ సీట్ కోసం దిగజారుడు రాజకీయాలు చేసింది. సదా సీదా మహిళ నేత మీనాక్షి నటరాజన్. మీనాక్షి లాంటి హిళలను బిజెపి అడ్డుకోవడం దౌర్భాగ్యం. ఎన్నికల కమిషన్ను వాడుకొని కాంగ్రెస్ రాజ్యసభ ను అడ్డుకుంది. ప్రధాని మోదికి నటరాజన్ ను అడ్డుకోవడంతో ఎం అవసారం. ప్రైవేట్ ఫిర్యాదు లో ఎం ఉందో లేదో తెలీదు. చిన్న కేస్ సాకుతో రిజక్టు చేస్తారా.. కామ ఫుల్ స్టాప్ లు కూడా చూసి ఎలెక్షన్ కమిషన్ చూసి ఆపేస్తుందా. గాంధీ ఐడియాలజీ లో పని చేసే వ్యక్తి మీనాక్షి నటరాజన్. రాహుల్ గాంధీ చెప్తూనే ఉన్నారు ఓటు చోరీ చేసే గెలుస్తున్నారు. వెస్ట్ బెంగాల్లో అన్ని స్థానాల గెలుపు మీతో సాధ్యమా! అధికారం తో ఎన్నికల కమిషన్ అడ్డుపెట్టుకొని రాష్ట్రాలను కబ్జా చేస్తోంది. ఎన్నికల కమీషన్ సిస్టం ను బీజేపీకి బ్రేక్ చేస్తోంది. గలీజ్ రాజకీయాలు కాంగ్రెస్ కి ఎం అవసరం. 12 ఏండ్లు ప్రధాని గా మోడీ అధికారంలో ఉన్నారు. కుట్రలు.. కుతంత్రాల పాలనే. పరిపాలన లో నీతి లేదు. పనికి మాలిన ఇష్యును అడ్డం పెట్టుకుని మీనాక్షి నామినేషన్ తిరస్కరణ చేశారు.

మోడీ కార్యాలయం ఇంత దుర్మార్గంగా వ్యవహరించింది. ఒక్క సీటు కోసం ఇంత దిగజారుడు అవసరమా..? సిగ్గు పడాలా..? సిగ్గుపడ్వాల్సిన అంశమా అనేది బీజేపీ నేతలు ఆలోచించుకోండి. అధికారం ఇచ్చింది పరిపాలన చేయండి అని మిమ్మల్ని నమ్మి మూడో సారి అధికారం ఇచ్చారు. మూడు కోట్ల ఉద్యోగం అన్నారు... నల్లదనం తెచ్చి అకౌంట్ లో వేస్తా అన్నారు అదీ లేదు. 12 ఏండ్లల్లో 24 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు ఏమైంది .. జవాబు ఉందా..?

బీజేపీ నాయకుల మగతనం...ఇచ్చిన మాట నిలబెట్టుకుని నిరూపించుకోండి. అంతే కానీ...షార్ట్ కట్ లో రాజ్య సభ సభ్యత్వం లాక్కోవడం లో లేదు మీ మగతనం. దొంగతనం చేసింది బీజేపీ వాళ్ళు..బురద జల్లేది BRS. నటరాజన్ ఎంపీ కాకుండా నీతి మాలిన దొంగ వ్యవస్థ బీజేపీ. ఆ బురద తెలంగాణ కాంగ్రెస్ నేతల మీద బురద జల్లుతుంది. మీరు చేసిన పని కూడా మీరు చెప్పుకోలేని పరిస్థితి. హరీష్ రావు..ప్రతిపక్ష నాయకుడు కాబట్టి ఏదో ఒకటి మాట్లాడుతున్నాడు. హరీష్ మా మీద బురద జల్లడం కాదు.. నీతిమాలిన చర్య చేసిన బీజేపీ నీ ఎందుకు ప్రశ్నించడం లేదు. మా దగ్గర నాయకులు బయటకు మాట్లాడతారు. బీజేపీ లో మాట్లాడమని చెప్పండి. ప్రాంతీయ పార్టీల్లో ఒక్కడే హీరో. బీజేపీ లో ఎవరు మాట్లాడినా అప్పుడే ఖతం అవుతారు. స్వేచ్ఛ ఎక్కువ కాంగ్రెస్ లో.. అందుకే కాంగ్రెస్ అంటారు. ఊహాగానాలకు సమాధానాలు ఉండవు. అనుమానాల మీద రాజకీయం నడవదు. బీజేపీ తాను చేసిన దొంగతనం పై చర్చ లేకుండా మా పై బురద జల్లాడు. బాధితుల మైన మేము సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది హరీష్ మాటలకు తాడు బొంగరం లేదు.ప్రభుత్వం ఉన్నప్పుడు మామ సంకలో ఉన్నాడు. ఇప్పుడు రోడ్ల మీద పడ్డాడు. కాంగ్రెస్ లో కోవర్ట్ లున్నారనే ఆరోపణలపై జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు. కోవర్టులు ఉన్నారని బీజేపీ బురద జల్లి....తాను చేసిన దొంగతనం పై చర్చ జరగకుండా చూస్తుంది. ఇక్కడ ఎవరైనా కోవర్టులు ఉంటే తొడ్కలు తీస్తాం. నమోదు కానీ కేసును...ఆధారంగా తీసుకుని నామినేషన్ తిరస్కరించారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**రంగారెడ్డి జిల్లా, జూన్ 11 (వన్‌నేషన్):** ఎఫ్-లైన్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ (ఏడీ, ఎస్ఎల్ఆర్) ఆధ్వర్యంలో జిల్లాలోని మండల సర్వేయర్లు, డీఐఓఎస్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్-లైన్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, సేవా హామీ చట్టం (SLA) గడువును దాటిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత సర్వేయర్లను ఆదేశించారు. మండలాల వారీగా ఎఫ్-లైన్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల స్థితిని సమీక్షించారు. ముఖ్యంగా సేవా హామీ చట్టం గడువును దాటిన కేటగిరీ-బి దరఖాస్తులపై ప్రత్యేకంగా చర్చించి, తదుపరి సమీక్ష సమావేశం నాటికి అన్ని పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు లేదా ఆరోపణలకు తావు లేకుండా పారదర్శకతతో పని చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో వేగం, నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ సేవలను సకాలంలో ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, మండల సర్వేయర్లు, డీఐఓఎస్‌లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్..



**ఎమ్మిగనూరు, జూన్ 12. డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** పట్టణంలోని 4వ వార్డులో ఎమ్మిగనూరు మునిసిపల్ కమీషనర్ ఎన్.గంగిరెడ్డి విస్తృతంగా పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడటం జరిగింది.గతంలో ఉన్న నీటి పైప్ లైన్ లు దాదాపు 45 ఏళ్ల పాతవి,డ్యామేజి అయినందున నీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున వాటిని ప్రస్తుతం 4 ఇంచుల కొత్త పైప్ లైన్ తో మార్చడం జరుగుతున్నది. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నీరు కలుషితం కాకుండా కొత్త పైప్ లైన్ లు నిర్మాణం జరుగుచున్నది. డిఈఈ నీరజ, ఏఈ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.





హైదరాబాద్, జూన్ 10 (వన్‌నేషన్): మీర్ఖాన్ పేట్ భారత్ ఫ్యూచర్ సిటీలో FCDA (ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ ఆఫ్ అథారిటీ) నూతన భవన నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అన్నా గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ .

## ఈ.బి.జి గ్రూప్ యూనివర్సల్ ఫిట్‌నెస్ ఆస్ట్రేలియా
# 300 కోట్ల భారతదేశ విస్తరణ ప్రణాళిక ఆవిష్కరణ



**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** ఈ.బి.జి గ్రూప్ ఆస్ట్రేలియా-ఆధారిత యూనివర్సల్ ఫిట్‌నెస్ గ్రూప్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భారతదేశంలో ఏకీకృత ఆరోగ్యం, ఫిట్‌నెస్, పునరావాసం, వెల్‌నెస్ గమ్యస్థానాల కొత్త వర్గాన్ని ప్రవేశపెట్టడానికి ఈ భాగస్వామ్యం ద్వారా ఐదేళ్లలో 300 కోట్ల పెట్టుబడి మార్గం ప్రణాళిక చేయబడింది. భారత వెల్‌నెస్ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మారుతున్న అవకాశాలను ఈ భాగస్వామ్యం పరిష్కరించాలని లక్ష్యం. వినియోగదారులు సాంప్రదాయిక జిమ్ సభ్యత్వాలకు మించి ఫిట్‌నెస్, రికవరీ, నివారణ ఆరోగ్యం, లైఫ్‌స్టైల్ అనుభవాలను ఒకే చోట అందించే సమగ్ర పరిష్కారాల వైపు మారుతున్నారు.

డెలాయిట్ ఇండియా హెల్త్ ఌ ఫిట్‌నెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫిట్‌నెస్ మార్కెట్ రిపోర్ట్ 2025 ప్రకారం, ప్రస్తుతం భారత వాణిజ్య ఫిట్‌నెస్ మార్కెట్ సుమారు 16,200 కోట్లుగా ఉంది. 2030 నాటికి ఇది 37,700 కోట్లకు చేరుకుంటుందని అంచనా, సభ్యుల సంఖ్య కూడా 12.3 మిలియన్ నుంచి 23.3 మిలియన్‌కు పెరుగుతుందని అంచనా వేయబడింది. అయితే, 2030 నాటికి మార్కెట్ పెనిట్రేషన్ 1.7 శాతానికి మాత్రమే చేరుకుంటుందని హైలైట్ చేయబడింది. 1.4 బిలియన్ జనాభా ఉన్న దేశంలో ఇది ఎంత భారీ అవకాశం ఉందో సూచిస్తుంది. ఈ.బి.జి గ్రూప్ యూనివర్సల్ ఫిట్‌నెస్ ఈ అవకాశాన్ని గుర్తించాయి.

ఈ భాగస్వామ్యం కింద ఈ బి జి గ్రూప్ భారతదేశంలో యూనివర్సల్ ఫిట్‌నెస్ అభివృద్ధి, రోల్‌అవుట్ ఆపరేషన్స్‌ను నడిపిస్తుంది. ఐదేళ్లలో 30కి పైగా ప్రీమియం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ సాంకేతికతలు మరియు రెండు డెస్టినేషన్ వెల్‌నెస్ రిట్రీట్స్‌ను స్థాపించాలని ప్రణాళిక. మొదట హైదరాబాద్, బెంగళూరు, తర్వాత ముంబై, ఢిల్లీ ఎన్ సిఆర్ , పూణే ఇతర అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విస్తరణ. ఈ.బి. జి గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సీఈఓ డా. ఇర్ఫాన్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశం ఆరోగ్య స్పృహలో కొత్త యుగంలోకి అడుగుపెడుతోంది. గత దశాబ్దంలో ఫిట్‌నెస్ ఇండస్ట్రీ వేగంగా పెరిగినప్పటికీ, వినియోగదారులు ఇప్పుడు సాధనాలకు మించి మరిన్ని అన్వేషిస్తున్నారని అన్నారు . పనితీరు, రికవరీ, నివారణ ఆరోగ్యం మరియు దీర్ఘకాలిక శ్రేయస్సును సమర్థించే స్ట్రక్చర్డ్ ఎకోసిస్టమ్‌లను వారు కోరుకుంటున్నారని తెలిపారు.. ఈ భాగస్వామ్యం రాబోయే దశాబ్దంలో వెల్‌నెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఒక ముఖ్యమైన వృద్ధి రంగంగా మారుతుందనే మా విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని అని విశ్వసిస్తున్నారు.

మార్కెట్ అవకాశం గురించి ఆయన మరింతగా, “సంఖ్యలు సాధ్యమయ్యే స్కేల్‌ను స్పష్టంగా చూపిస్తున్నాయి. 2030 నాటికి 37,700 కోట్ల మార్కెట్, తక్కువ పెనిట్రేషన్ స్థాయిలు, నివారణ ఆరోగ్య సంరక్షణపై పెరుగుతున్న అవగాహన ఇవన్నీ ప్రీమియం వెల్‌నెస్ గమ్యస్థానాల కొత్త వర్గానికి పునాది వేస్తాయి.

# సామాజిక స్పృహతో కూడిన కవిత్వం రావాలి



**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** కవులు సామాజిక స్పృహతో కవిత్వం రాయాలని, వస్తువులో నవ్యత సాహిత్యాన్ని శాశ్వతం చేస్తుందని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తుంగతుర్తి కి చెందిన డాక్టర్ ఎర్ర హరి కిషన్ రచించిన చిత్రం చెప్పిన పద్యం – 2 గ్రంధాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎర్రన పేరుతో కవిత్వం రాస్తున్న ఎర్ర హరికిషన్ ఈ వస్తువులు తీసుకున్నా దానిని కవిత్వం చేయగలిగే చందో సామర్థ్యం ఉన్నా కవి అని కొనియాడారు. భవిష్యత్తులో ఈరోజు సాహిత్య చరిత్రలో నిలిచిపోయే పద్య కావ్యం రాయాలని ఆకాంక్షించారు. మనం వికాస వేదిక అధ్యక్షులు ప్రముఖ సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాల ఆచార్యులు బోయిళ్ళ వీరయ్య మాట్లాడుతూ హరికిషన్ చిన్ననాటి నుండే సాహిత్యం పట్ల ఎంతో మంది కనబరిచే వారని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ తుంగతుర్తి గ్రామీణ ప్రాంతం నుంచి పద్యము అలవోకగా రాయగలిగిన గొప్ప కవిగా హరికిషన్ సాహిత్య చరిత్రలో నిలిచిపోతారు అన్నారు. ప్రముఖ సాహితీవేత్త దోరవేటి మాట్లాడుతూ పురాణాలు ఇతిహాసాలు సంస్కృతి, సంస్కృతి, సామాజిక స్పృహ, ప్రముఖుల పై ప్రశంస పద్యాలు మొదలైన వస్తు వైవిధ్యంతో కూడిన ఈ ఖండకావ్యం ధారా శుద్ధితో కూడి ఉన్నదన్నారు. కార్యక్రమంలో గడ్డం కృష్ణారెడ్డి పుస్తక సమీక్ష నిర్వహించారు. పుస్తకాన్ని డాక్టర్ సాగర్ల సత్తయ్యకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో గొడితాల వెంకటేశ్వర్లు, శీల అవిలేను, పబ్బతి వెంకటేశ్వర్లు, ఏబెల్ శశి, రంగరాజు, డాక్టర్ మెంతబోయిన సైదులు, అంబేద్కర్, హరీష్ అగ్నిహోత్ర తదితరులు పాల్గొన్నారు.

# 3 ముక్కలు!

(1వ పేజీ తరువాయి)

ఎక్కువ. అంటే భాషాపరమైన పోలరైజేషన్ ఉన్నట్టు. ఇలా భాషాపరమైన పోలరైజేషన్ ఉన్నచోట్ల ఓటింగ్ శాతం 11 నుంచి 13 శాతం ఎక్కువగా పడుతున్నట్టు కూడా గత ఎన్నికల గణాంకాల ఆధారంగా ఈఏసీ-పీఎం గుర్తించింది. కాగా.. నియోజకవర్గాల సంఖ్యను 800కు పైగా పెంచేందుకు ప్రాతిపదికను నిర్ణయించేందుకు తాము శాస్త్రీయంగా ప్రయత్నించామని చెప్పేందుకే కేంద్రం ఈ అధ్యయనం చేయించినట్లు.. వచ్చేపార్లమెంటు సమావేశాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. ప్రధాని ఆర్థిక సలహామండలి సమర్పించిన వర్కింగ్ పేపర్‌లో చేసిన సూచనల ప్రకారం.. పెద్ద రాష్ట్రాలన్నింటిలో దాదాపు 50 శాతం సీట్ల పెరుగుదల ఉంటుంది. చిన్న రాష్ట్రాల్లో మాత్రం సీట్ల సంఖ్యను నేరుగా రెట్టింపు చేయాలని ప్రతిపాదించారు.

# ఘనంగా ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ మీటింగ్




**ఎల్బీనగర్/వన్ నేషన్ :** ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ మీటింగ్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఆర్చ్ బి డాక్టర్ ఎమ్.ఎస్ దయానంద్ ఆధ్వర్యంలో నాగోల్ కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీలోని రెవరెండ్ ఎం. రాజారత్నం గారి షిలోహు గాస్పుల్ చర్చిలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వాక్య సందేశకులు ఓయు ప్రొఫెసర్ బ్రదర్ వి. నతనెల్ చక్కని ఉపమానాలతో సువార్తను అందించి ప్రార్థనలు చేశారు. ఈ ఫెలోషిప్ మీటింగ్ లో రాజారత్నం గారి కుటుంబం బావుండాలని ప్రార్థలు చేశారు. అట్లాగే ఆర్చ్ బిషప్ డాక్టర్ ఎమ్ ఎస్ దయానంద్ ఆరోగ్యం బాగుండాలని ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కుటుంబం బాగుండాలని ప్రార్థన చేశారు. అట్లాగే ఎల్బీనగర్ పాస్టర్స్ అందరూ ఐకమత్యంగా ఉండి సంఘ అభివృద్ధి కొరకు ప్రార్థనలు చేశారు. ఇంకా ఈ రాష్ట్రం, దేశం, ప్రపంచంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థనలు చేశారు. అనంతరం ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఆర్చ్ బిషప్ డాక్టర్ ఎమ్. ఎస్ దయానంద్ మాట్లాడుతూ ప్రతి నెల రెండవ బుధవారం ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్స్ ఫెలోషిప్ మీటింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆ యేసు దయవల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎబి. ప్రసాద్, జనరల్ సెక్రెటరీ రెవరెండ్ కే.సుదర్శన్, ట్రెజరర్ రెవరెండ్ డివీ ప్రభుదాస్, మిగతా కార్యవర్గ సభ్యులు, దైవ జనులు, దైవ సేవకులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన కూకట్పల్లి ఎమ్మెల్యే: మాధవరం కృష్ణారావు




**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 11 (వన్‌నేషన్):** గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.. ప్రధానంగా అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులు ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇవ్వడం సోచినీయంగా ఉందని.. ప్రజల ఆగ్రహానికి గురి కావద్దని హితవుపలికారు.. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన ఫ్లై ఓవర్లు ,అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణాలు, నాలాల అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రెండున్నర సంవత్సరాలైనా కూడా ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని.. ఆనాడు చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు ..మూసీ నది ప్రక్షాళన అంటూ గత రెండున్నర ఏళ్ల నుంచి చెప్పడమే తప్ప కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని.. మహిళకు తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలు చెప్పి ప్రభుత్వం లోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా కూడా ఒక్క హామీ నిలబెట్టుకోలేకపోవడం.. ప్రజల్లో ఆగ్రహానికి గురిచేస్తుందని.. రాబోయే రోజుల్లో ప్రజల చేత గట్టి బుద్ధి చెప్పించుకునే రోజు దగ్గరలోనే ఉందని మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా అన్నారు.. బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి.. ధైర్యం లేక ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేని స్థితిలో కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో రాజీనామాలు చేసి తిరిగి గెలవాలని.. దీనికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.. రాబోయే రోజుల్లో ఇటువంటి వారికి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని ఆయన తెలిపారు.

# కేపీహెచ్‌బీ కాలనీ 117వ డివిజన్‌లో దండమూడి శోభనాద్రి జయంతి ఘనంగా వేడుకలు




**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 11 (వన్‌నేషన్):** గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ 117వ డివిజన్ మాజీ కార్పొరేటర్, కీర్తిశేషులు దండమూడి శోభనాద్రి జయంతి సందర్భంగా వారి మేనల్లుడు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన అభిమానులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శోభనాద్రి ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 117వ డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడుతూ ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మందలపు సాయిబాబు చౌదరి మాట్లాడుతూ, “దండమూడి శోభనాద్రి ప్రజల మనిషిగా, అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన గొప్ప నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన లేకపోవడం ఈ ప్రాంతానికి తీరని లోటు” అని అన్నారు. ఈ కార్యక్రమంలో దొప్పలపూడి రత్నాకర్, చిలుకూరి గోవిందరాజు, గంట భీమేశ్వరరావు చౌదరి, నవీన్, కాజా నవీన్, మందలపు త్రినాథ్, రాము తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శోభనాద్రి సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# పాడి ఉన్న ఇంట సిరుల పంట

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి



**కర్నూలు. జూన్ 11 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహించుచున్న పశువుల సమూహము పునరుత్పత్తి పుస్తక ఆవిష్కరణ ( విలేజ్ హెర్డ్ ఫర్టిలిటీ రిజిస్టర్) కార్యక్రమం ఉద్దేశించి ను కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. సిరి పుస్తకం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.సిరి మాట్లాడుతూ... గ్రామాల్లో పశుసంపదతోనే సుస్థిరాదాయం సాధ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమతోనే ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు, ఆవులు సంవత్సరానికి ఒక ఈత , గేదెలు 15 నెలలకు ఒక ఈత ఉండేలాగా చూసుకోవాలి అని అన్నారు . పశువు పునరుత్పత్తి సకాలంలో చూలు కట్టించడం ,క్రమబద్ధమైన ఈతలు, అధిక పాల ఉత్పత్తి సాధించడం లక్ష్యంగా పెట్టుకోవాలి అని సూచించారు.సకాలంలో ఈనే పశువుల నుండి అధిక పాల దిగుబడి ఉంటుందని తెలిపారు. కృత్రిమ గర్భధారణ, గర్భ నిర్ధారణ పోషకాహార నిర్వహణ, దూడల సంరక్షణ వంటి శాస్త్రీయ పునరుత్పత్తి నిర్వహణ చర్యలు పశువుల ఉత్పాదకతలో కీలకపాత్ర పోషిస్తున్నాయని వివరించారు. . దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంయుక్త సంచాలకులు డాక్టర్ కే. రాజశేఖర్ పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగార మృతులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళి




**ఎమ్మిగనూరు, జూన్ 11 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** విశాఖపట్నంలో కర్మకారంలో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన మృతులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో స్థానిక సోమప్ప సర్కిల్ నందు మౌనం పాటించి కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ కసిం వలి మాట్లాడుతూ RINL ప్రమాద బాధితులకు కూటమి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్పొరేటర్లకు ఒక న్యాయం ,కార్మికులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఈ ప్రమాదంలో 9 మంది కార్మికులు దుర్మరణం మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. 6 మంది కార్మికులు గాయపడిన వాళ్లకి మెరుగైన చికిత్స అందించి ఆర్థిక 50 లక్షలు సాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ ప్రమాదానికి బిజెపి మరియు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎద్దేవా చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరేష్ యాదవ్, దేశాయ్ షబ్బీర్ ,ఓబిసి తాలూకా అధ్యక్షుడు ముస్తఫా, అబ్దుల్ రహిమాన్, ఓల్డ్ రఫీక్,అసిఫ్, రఫిక్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.ఐ

# గంజాయి ముఠాలపై కూటమి ప్రభుత్వ 'ఈగిల్ టీమ్స్' ఉక్కుపాదం...

## - నాడు వైసీపీ పెంచి పోషించి,నేడు ములాలను ను తుడిచేస్తున్నాం.!! -

## ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డి..



**ఎమ్మిగనూరు, జూన్ 11 (వన్ నేషన్ ప్రతినిధి):** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న గంజాయి నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని,మత్తు సంస్కృతికి తావులేకుండా నియోజకవర్గాన్ని క్లీన్ చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డి స్పష్టం చేశారు.నందవరం మండలం పెద్దకోతలి భందం ఆగ్రహం పరిసరాల్లో గంజాయి సాగు చేస్తూ,రవాణా చేస్తున్న ఏడుగురు నిందితులను పట్టుకున్న పోలీసు యంత్రాంగాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

### నాడు వైసీపీ పెంచి పోషించింది -- నేడు కూటమి నిర్మూలన

నాడు వైసీపీ ప్రభుత్వం గంజాయి మాఫియాను పెంచి పోషించిందని ఎమ్మెల్యే మండిపడ్డారు.నాటి పాలకుల అండదండలతో గంజాయి బ్యాచ్‌లు రాష్ట్రం నలుమూలలా విస్తరించాయని ధ్వజమెత్తారు.నాటి అలాచాకకు స్వస్తి పలికి,నేడు మన కూటమి ప్రభుత్వం గంజాయి ముఠాలను వేటాడిస్తూ,ఎక్కడైనా పట్టు దొరికినచోట్ల సైతం పట్టుకుని జైలుకు పంపుతోందన్నారు.

### రంగంలోకి 'ఈగిల్ టీమ్స్

రాష్ట్రంలో గంజాయి,డ్రగ్స్ వంటి చైన్లను పూర్తిగా బద్దలు కొట్టడానికి ప్రభుత్వం ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా 'ఈగిల్ టీమ్స్'ను రంగంలోకి దింపిందని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ ప్రత్యేక బృందాలు అత్యంత చురుగ్గా పనిచేస్తూ,ఎక్కడ గంజాయి ఆనవాళ్లు ఉన్నా టెక్నాలజీ సహకారంతో పసిగడుతున్నాయని తెలిపారు.పెద్దకోతలి,ఎమ్మిగనూరు,శాంతినగర్,హాలహర్వి కాలనీ పరిసరాల్లో సాగిన గంజాయి నెట్‌వర్క్‌ను ఛేదించడంలో ఈగిల్ బృందాల నిఘా కూడా తోడైందన్నారు.యువత మాదకద్రవ్యాలకు బానిసైతే జీవితాలను నాశనం చేసుకున్నట్టే.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికపై నిఘా ఉంచాలి" అని ఎమ్మెల్యే కోరారు.నియోజకవర్గంలో గంజాయిని పూర్తిగా అట్టడుగు స్థాయికి ముంచెత్తేందుకు ముమ్మరంగా పనిచేస్తున్న డీఎస్పీ మర్రివాడ భార్గవి,రూరల్ సీఐ చిరంజీవి,నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి,వారి సిబ్బందిని ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ఓటర్ల హక్కులకు భంగం కలగొద్దు

## పాన్ కార్డ్ ఫుడ్ కార్డ్‌లను ప్రత్యామ్నాయ పత్రాలకు గుర్తింపు ఇవ్వాలి : ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ - ముఖ్యమంత్రి ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలి



**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** తెలంగాణలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఓటర్ల ప్రత్యేక ధ్రువీకరణ ప్రక్రియలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే ముఖ్యమంత్రి ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలని సవరణలు చేపట్టాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు పత్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో లేని పత్రాలను తప్పనిసరి చేయడం సమంజసం కాదన్నారు.పర్మనెంట్ రెసిడెన్స్ సర్టిఫికెట్, జాతీయ పౌరుల నమోదుకు సంబంధించిన పత్రాలు, కుటుంబ నమోదు ధ్రువపత్రం వంటి పత్రాలు రాష్ట్రంలో అమలులో లేవని పేర్కొన్నారు. వీటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు)లను చెల్లుబాటు అయ్యే ధ్రువీకరణ పత్రాలుగా గుర్తించాలని కోరారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే స్పందించి కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారిక లేఖ పంపాలని విజ్ఞప్తి చేశారు.

### ఓటర్ల జాబితాలో విచిత్ర నిబంధనలపై అభ్యంతరం

ఓటర్ల ధ్రువీకరణలో భాగంగా తీసుకొచ్చిన కొన్ని నిబంధనలను ఒవైసీ తీవ్రంగా తప్పుబట్టారు. కుటుంబ వివరాల నమోదు ఫారంలో ఐదుగురు పిల్లల పేర్లకే అవకాశం కల్పించి, ఆరవ సంతానం వివరాలను నమోదు చేయకుండా ఉండటం ఆశ్చర్యకరమన్నారు. దేశంలో పెద్ద కుటుంబాల నుంచి వచ్చిన అనేక మంది ప్రముఖ నాయకులు ఉన్నారు. ఐదుగురికి మించి పిల్లలు ఉంటే ఓటు హక్కు ఉండదని ఎక్కడా చట్టం లేదు. అలాంటప్పుడు ఈ తరహా పరిమితులు ఎందుకు?" అని ప్రశ్నించారు. అలాగే తల్లిదండ్రులు, పిల్లల మధ్య 15 సంవత్సరాల వయోభేదాన్ని కూడా లోపంగా గుర్తించడం సరికాదన్నారు. వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం సాంకేతిక కారణాలతో ప్రజలపై అనుమానాలు వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

### పౌరసత్వంతో ముడిపడిన కీలక ప్రక్రియ

2002 ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోయినా, అనంతరం ఓటు హక్కు పొందిన కుటుంబాల తల్లిదండ్రులు, తాతముత్తాతల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని ఒవైసీ తెలిపారు. అందువల్ల ప్రజలంతా తమ కుటుంబ ధ్రువపత్రాలు, గుర్తింపు పత్రాలు, అవసరమైన ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఇది కేవలం ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం మాత్రమే కాదని, పౌరసత్వానికి సంబంధించిన అత్యంత కీలక అంశమని ఆయన వ్యాఖ్యానించారు. కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని కోరారు ప్రజలకు సహాయం అందించేందుకు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి తన హక్కును పరిరక్షించుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు.

# మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ శిబిరం

## శిబిరంలో పాల్గొన్న బోడుప్పల్ కాంగ్రెస్ నాయకులు..



**మేడిపల్లి / జూన్ 11 / వన్ నేషన్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన (సార్) (Special Intensive Revision) కార్యక్రమంపై అవగాహన కల్పించడం కోసం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించిన ప్రత్యేక ట్రైనర్ల ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల (BLA) శిక్షణ కార్యక్రమం మేడ్చల్ నియోజ కవర్గంలోని అంతాయపల్లి ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించబడింది.

సమగ్ర, పారదర్శకమైన ఓట రు జాబితా రూపొందించడ మే ప్రధాన లక్ష్యంగా నిర్వహిం చిన ఈ శిక్షణ శిబిరంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త చందర్ గౌడ్, బుక్యా సుమన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ కుమార్ గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పొన్నం తరుణ్ గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 602 పోలింగ్ బూత్‌లకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, నిబంధనలు, బాధ్యతలపై అవగాహన పొందారు.

# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతిని సాధిస్తాం

(1వ పేజీ తరువాయి)

వినిపించడానికి అడ్వకేట్ జనరల్‌ను ఢిల్లీలో నియమించే అంశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు మళ్లించే అంశానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. జూలై నెలాఖరు నాటికి అవసరమైన అన్ని అటవీ అనుమతులు పొందాలని మంత్రి ఆదేశించారు. ఇక, సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణానికి ఆటంకంగా మారిన కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్జీటీ క్లియరెన్స్, కోర్టు వివాదాల పరిష్కారానికి అడ్వకేట్ జనరల్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. నీటిపారుదల శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనల ప్రకారం ప్రాధాన్య క్రమంలో ఆర్థిక శాఖ బిల్లులను ఎప్పటికప్పుడు ఆమోదిస్తుందని హామీ ఇచ్చారు.

# ‘ఆటో ఐస్ మేకర్’ తో కూడిన ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, జూన్ 11 (వన్‌నేషన్):** LG ఎలక్ట్రానిక్స్ ఇండియా తాజాగా 83.82 సెం.మీ (33 అంగుళాల) వెడల్పు విభాగంలో ఆటో ఐస్ మేకర్తో కూడిన ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ ను ప్రధానంగా కలిగిన తన కొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని ప్రారంభించడం ద్వారా తన ప్రీమియం గృహోపకరణాల పోర్ట్ఫోలియోను బలోపేతం చేసింది. ఆధునిక భార తీయ కుటుంబాల మారుతున్న జీవన శైలి అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఈ కొత్త శ్రేణి, మెరుగైన సౌకర్యం, తాజాదనం నిర్వహణ, రోజువారీ వినియోగాన్ని అందించడానికి ప్రీమియం డిజైన్, తెలివైన స్టోరేజ్, అధునాతన శీతలీకరణ సాంకేతికతలను మిళితం చేస్తుంది. 574L నుండి 610L వరకు సామర్థ్యాలలో లభించే ఈ కొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణి, ఆధునిక వంటగదుల కోసం అధిక సామర్థ్యాలు, స్మార్ట్ ఫుడ్ మేనేజ్మెంట్ పరిష్కారాలను కోరుకునే వినియోగదారుల అవసరాలను తీరుస్తూ, 24*7 ఆన్-డిమాండ్ ఐస్ సదుపాయాన్ని అందిస్తుంది. ఈ శ్రేణి ప్రీమియం గ్లాస్, స్టీల్ ఫినిషింగ్లలో లభిస్తుంది, ఇది ఆధునిక వంటగది సౌందర్యానికి అనుగుణంగా ఉంటూ, ఒక అధునాతన రూపాన్ని అందిస్తుంది. కొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ ఆలోచనాత్మకంగా రూపొందించిన ఫోర్-డోర్ నిర్మాణాన్ని కలిగి ఉంది. దీనిలో రిఫ్రిజిరేటర్ భాగం పైన, ఫ్రీజర్ కింది భాగంలో ఉంటాయి.

ఈ శ్రేణిలో LG యొక్క ఇన్స్టా వ్యూ ఫీచర్ ఉంది, ఇది వినియోగదారులు కేవలం రెండుసార్లు తట్టడం ద్వారా లోపల చూడటానికి వీలు కల్పిస్తుంది, తద్వారా చల్లని గాలి నష్టాన్ని తగ్గించి, సౌకర్యాన్ని పెంచుతుంది. ఫ్రెష్ కన్వర్టర్ + వివిధ రకాల ఆహార పదార్థాల కోసం






సర్దుబాటు చేయగల ఉష్ణోగ్రత సెట్టింగ్లతో కూడిన ప్రత్యేక కంపార్ట్ మెంట్ను అందిస్తుంది, ఇది గరిష్ట తాజాదనాన్ని నిర్ధారిస్తుంది. ఆటో ఐస్ మేకర్, నిరంతర ఐస్ ఉత్పత్తి కోసం సులభంగా రీఫిల్ చేయగల వాటర్ ట్యాంక్ సిస్టమ్ను ఉపయోగించి, అవసరమైనప్పుడు ఐస్ను అందించడం ద్వారా సౌకర్యాన్ని మరింత పెంచు తుంది.

ఈ రిఫ్రిజిరేటర్లో అంతర్నిర్మిత వాటర్ డిస్పెన్సర్ కూడా ఉంది, ఇది సొగసైన డిజైన్ ను కొనసాగిస్తూనే చల్లటి నీటిని సులభంగా పొందే వీలు కల్పిస్తుంది. డోర్ కూలింగ్ +", హైజీన్ ఫ్రెష్ + వంటి అదనపు ఫీచర్లు ఉన్నాయి. సౌకర్యాన్ని మరింత పెంచుతూ, స్మార్ట్ లెర్నర్ " టెక్నాలజీ వినియోగ సరళి ఆధారంగా కూలింగ్ పనితీరును సర్దు బాటు చేస్తుంది, అదే సమయంలో ఎక్స్ప్రెస్ ఫ్రీజ్ అవసరమైనప్పుడు వేగవంతమైన కూలింగ్కు మద్దతు ఇస్తుంది. ఈ రిఫ్రిజిరేటర్లు నా+ థింక్" ఔఱ-ఖీఱ కనెక్టివిటీతో కూడా వస్తాయి.

ఈ ఆవిష్కరణపై ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్, హోమ్ సొల్యూషన్స్ డైరెక్టర్ యంగ్ మిన్ హ్వాంగ్ మాట్లాడుతూ, “ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాలో, భారతీయ వినియోగదారులు దైనందిన జీవి తాన్ని మెరుగుపరిచే అర్థవంతమైన ఆవిష్కరణలను తీసుకురావడానికి మేము నిరంతరం కృషి చేస్తాము. మా కొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణి ప్రీమియం డిజైన్, సౌలభ్యం మరియు స్మార్ట్ టెక్నాలజీ పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది” అని అన్నారు.

కొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణి భారతదేశవ్యాప్తంగా ప్రముఖ రిటైల్ అవుట్లెట్లు మరియు LG ఛానెళ్లలో 1.18 లక్షల ప్రారంభ ధరలతో అందుబాటులో ఉంది.

# మేడిపల్లి మాతృ అభయ ఫౌండేషన్‌లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం

**మేడిపల్లి /జూన్ 11 /వన్ నేషన్ :** మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మాతృ అభయ ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో సేవా కార్యక్రమా న్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేముల కేశవ నాదం గౌడ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.లయన్ సావిత్రి ప్రోత్సాహంతో ఆశ్రమం లోని వారికి నిత్యావసర సరు కులను అందజేశారు. ఇందు లో భాగంగా ఒక క్వింటా బియ్యం, 5 కేజీల వంట నూనె మరియు పప్పు దినుసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో సావిత్రితో పాటు సెక్రటరీ పల్లె బాలరాజు, దుర్గ, శారద, ఇన్ కమింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి, మల్లేశం పాల్గొన్నారు. సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి




ఒక్కరికీ లయన్స్ క్లబ్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ‘సేవే లక్ష్యంగా’ తాము మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీతో

# విద్యార్థులకు భవిష్యత్తు నైపుణ్యాలు

(1వ పేజీ తరువాయి)

ఆదుకునేలా వినూత్న ‘P4-MBK 10-20’ కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం ‘ప్రాజెక్ట్ సంజీవని’ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త ‘పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ’ తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# పాత నగరంలో ఎలాంటి నేరాలకు పాల్పడిన కఠిన చర్యలు

## - చార్మినార్ జోన్ డీసీపీ కిరణ్ ఖరే - 62 మంది నేరస్థులకు ఒక కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూన్ 11 (వన్‌నేషన్):** మొహర్రం ఊరేగింపునకు బోనాల ఉత్సవాలను పురిస్కరించుకొని పాత నగరంలో ఎలాంటి నేరాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని చార్మినార్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, కిరణ్ ఖరే అన్నారు. గురువారం పూనీహవేలీలోని డీసీపీ కార్యాలయంలో జోన్ సైదాబాద్,మలక్‌పేట్ ఏసీపీ,




హెచ్ఎస్ఓలని 62 మంది నేరస్థులకు ఒక కౌన్సెలింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద ‘వీధి నేరస్థులు’ అనే కొత్త వర్గాన్ని గుర్తించారు. ఇందులో ఇటీవల జరిగిన హత్యాయత్నం, బెదిరింపులు, దోపిడీ మరియు ఇతర తీవ్రమైన శారీరక నేరాల కేసులలో పాలుపంచుకున్న వ్యక్తులు ఉన్నారు. ఈ నేరస్థులకు వ్యక్తిగతంగా కౌన్సెలింగ్ ఇచ్చి, ఎలాంటి నేర కార్యకలాపాలలో పాల్గొనవద్దని గట్టిగా హెచ్చరించారు. వారి సోషల్ మీడియా కార్యకలాపాలను పోలీసులు చురుకుగా పర్యవేక్షిస్తారని నేరస్థులకు తెలియజేశారు. ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపం జరిగినా లేదా కొత్తగా కేసు నమోదు చేసినా, రౌడీ షీట్ తెరిచి, ఎలాంటి మినహాయింపు లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలిపారు. రౌడీయిజం నేర కార్యకలాపాలపై చార్మినార్ జోన్‌లో జీరో టాలరెన్స్ పాలసీ అమలులో ఉందని చార్మినార్ జోన్ డీసీపీ పునరుద్ఘాటించారు.ద

# మేడిపల్లిలో భూ వివాదం

## సొంత స్థలంలో ఇల్లు కట్టుకోకుండా అడ్డుకుంటున్నారు బాధితుడి ఆవేదన

**మేడిపల్లి /జూన్ 11 /వన్ నేషన్ :** మేడిపల్లి పరిధిలోని అయో ధ్య నగర్ కాలనీలో తన చట్ట బద్ధమైన స్థలంలో ఇల్లు నిర్మిం చుకుంటున్న వ్యక్తిని కొందరు వ్యక్తులు బెదిరిస్తూ అడ్డుకుం టున్న ఘటన స్థానికంగా కలక లం రేపింది. ఈ వ్యవహారంపై బాధితుడు జతోత్ శ్రవణ్ స్థానిక మున్సిపల్ అధికారుల కు ఫిర్యాదు చేసి,తనకు న్యాయం చేయాలని వేడుకుం టున్నారు.బాధితుడు తెలిపి న వివరాల ప్రకారం.. శ్రవణ్ మూడేళ్ల క్రితం అయోధ్య నగ ర్ కాలనీలోని సర్వే నంబర్ 50/పార్ట్ లో గల 201 గజాల స్థలాన్ని (ప్లాట్ నంబర్ 252) కొనుగోలు చేశారు.ఎంతో కాలంగా కలలు కన్న సొంత ఇంటి నిర్మాణాన్ని ఇటీవల ఆయన ప్రారంభించారు. అయితే, ఆ స్థలంతో ఎలాంటి సంబంధం లేని కొంత మంది వ్యక్తులు అకస్మాత్తుగా రంగ ప్రవేశం చేసి, నిర్మాణ పనుల ను అడ్డుకోవడమే కాకుండా.. అక్కడ పనిచేస్తున్న కూలీల ను తీవ్రంగా బెదిరి స్తున్నారని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.తమ వద్ద ఆస్తికి సంబంధించిన అన్ని చట్ట బద్ధ మైన పత్రాలు ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనలకు అను గుణంగానే అనుమతులు పొంది


Application Letter

The Commissioner

Subject: Urgent request for protection and intervention against unlawful obstruction and threatening by outsiders to the house construction in legally owned Plot No. 252, Survey No. 50/P, Ayodhya Nagar Colony, Medipally — Reg.

Respected Sir/Madam,

I, Jatoth Sravan, S/o Sri. Jatoth Bheemla, am the legal and absolute owner of Open Plot No. 252, Survey No. 50/Part, Ayodhya Nagar Colony, Medipally ... connection whatsoever to our colony or to this property.

My Legal Ownership — Irrefutable Proof

I have invested 70 Lakhs Rupees in purchasing and constructing this property approximately 3 years ago, and 15 lakhs Rupees now for ongoing house construction ...

| # | Document | Reference |
|---|---|---|
| 1 | Registered Sale Deed | [illegible] |
| 2 | Certificate of Transfer/Mutation | [illegible] |
| 3 | Encumbrance Certificate (40 years 1983–2023) | [illegible] |
| 4 | TS-bPASS Building Permission & Commencement Order | [illegible] |

నిర్మాణం చేపడుతు న్నామని శ్రవణ్ స్పష్టం చేశా రు. జీవిత కాల కష్టార్జితంతో లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకుంటుంటే, ఆకతా యిల వల్ల పనులు నిలిచి పోవడంతో శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన మున్సిపల్ అధికారులు విచారణ ప్రారంభించారు. ఇతరుల ఆస్తిపై దాడికి ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకో వాలని స్థానికులు,బాధితు డు కోరుతున్నారు.

# మేడ్చల్ నియోజకవర్గంలో ఘనంగా బి.ఎల్.ఏ అవగాహన, శిక్షణ శిబిరం

**మేడిపల్లి /జూన్ 11 /వన్ నేషన్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు, మేడ్చల్ నియోజక వర్గ స్థాయి బి.ఎల్.ఏ (దీూా) అవగాహన మరియు శిక్షణ శిబిరం డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బసవరాజు శ్రీనివాస్, గజ్జెల కాంతం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ శిక్షణ శిబిరంలో



బి.ఎల్.ఏల బాధ్యతలు, ఓటరు జాబితా ల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల సవరణ, పార్టీ సంస్థాగత బలోపేతం మరియు బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకె ళ్లడం, ప్రజా సమస్యల పరి ష్కారానికి కృషి చేయడంపై నాయకత్వం దిశానిర్దేశం చేసింది.ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతా లను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బి.ఎల్.ఏలు కీలక పాత్ర పోషిస్తారని, ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాల ని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి, భాస్కర్, కృష్ణ గౌడ్, కవిడె కుమార్, కె. వి గౌడ్, వంగూరి పరమేష్, మహ్మద్ మజర్, నాగరాజు, శరత్ గౌడ్, కపిల్, మహిళా అధ్యక్షురాలు దుర్గ, పలు వురు మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.